# కంటివెలుగు సద్వినియోగం చేసుకోవాలి

**కరీంనగర్ బ్యూరో, కెరటం న్యూస్**

ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ పట్టణంలోని సప్తగిరి కాలనీ కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. శిబిరంలో పరీక్షలకు వచ్చే వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, పోలీస్ కమిషనర్ వి సత్యనారాయణ శిబిరంలో కంటి పరీక్షలు చేసుకున్నారు. కంటి పరీక్ష కోసం వచ్చే ప్రజలకు అవసరమైన సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో 18 సంవత్సరాల పైబడిన వారందరూ కంటి పరీక్షలు నిర్వహించుకొని దృష్టిలోపాలను దూరం చేసుకోవాలని అన్నారు. కంటి పరీక్షల కోసం వచ్చిన వారిని కలెక్టర్ ఆప్యాయంగా పలకరిస్తూ వారి ఆరోగ్య సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. శిబిరం వద్ద అందుబాటులో ఉన్న సౌకర్యాలు పరీక్షించి అధికారులకు సూచనలు చేశారు. శిబిరాలకు వచ్చే వారికి మెరుగైన సేవలు అందించాలని, సర్జరీ అవసరం ఉన్న వారి వివరాలను పత్రిక రిజిస్టర్లో పొందుపరచాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ వి.సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



**కంటి పరీక్షలు చేయించుకుంటున్న సీపీ, చిత్రంలో కలెక్టర్**

keratam.in www.digital.keratam.in

**కెరటం**

డిజిటల్ విప్లవం

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా**

# శాంతిభద్రతల్లో పగడ్బందీగా వ్యవహరించాలి

- అన్ని విభాగాలతో నిరంతరం గస్తీ..
- నేరాల ఛేదనకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం
- కరీంనగర్ సీపీ సత్యనారాయణ

**కరీంనగర్ బ్యూరో, కెరటం న్యూస్**

శాంతిభద్రతల పరిరక్షణ చర్యల్లో అన్నిస్థాయిలకు చెందిన పోలీసు అధికారులు పగడ్బందీగా వ్యవహరించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ వి సత్యనారాయణ కమిషనరేట్ లోని అధికారులను ఆదేశించారు. ప్రజల రక్షణ, భద్రతలకు ప్రాధాన్యతనిస్తూ రేయింబవళ్ళు అప్రమత్తంగా ఉంటూ అన్నివర్గాల ప్రజలతో సత్సంబంధాలను కొనసాగించాలని చెప్పారు

కరీంనగర్ పోలీస్ కమిషనర్ వి సత్యనారాయణ శుక్రవారం జిల్లాలోని పోలీసు అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనరేట్ లోని వివిధ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచాలని ఆదేశించారు. గతంలో వివిధ రకాల నేరాలకు పాల్పడిన, ఈ మధ్యకాలంలో జైలుజీవితం గడిపి వచ్చిన పాత నేరస్థులకు కౌన్సిలింగ్ లను నిర్వహించ డంతోపాటు వారిలో సత్ప్రవర్తన తీసుకచేందుకు కార్యక్రమాలు కొనసాగించాలని చెప్పారు. పాత నేరస్థులు సత్ప్రవర్తనతో మెదిలినట్లయితే వారి పేర్లను పోలీసు రికార్డుల నుండి తొలగించే అంశాలపై పరిశీస్తామని చెప్పారు.



# అభ్యాసన ఫలితాల్లో జిల్లా ముందుండాలి

**కరీంనగర్, కెరటం న్యూస్**

ఉపాధ్యాయులు ఉత్తమ బోధనతో చక్కగా పనిచేస్తూ బోధనోపకరణములు తయారుచేస్తూ బోధించటంతో పాటు మెరుగైన ఫలితాలు సాధించాలని అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ పట్టణంలోని సుభాష్ నగర్ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్షణ క్రింద జిల్లాస్థాయి బోధనోపకరణాల ప్రదర్శన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ చక్కగా పనిచేస్తూ బోధనోపకారణాలు తయారు చేస్తూ బోధించడం అభినందియంగా ప్రయత్నంతో పాటు మెరుగైన ఫలితాలు సాధించాలని అన్నారు. బోధనతో మంచి ఫలితాలు తీసుకొస్తే పిల్లలు, తల్లిదండ్రులు అందరూ సంతోషిస్తారన్నారు. పాఠశాలలోని గుడ్ ప్రాక్టీసెస్ మిగతా వారితో పంచుకోవాలని అన్నారు. రాష్ట్రంలో అభ్యసన ఫలితాలలో కరీంనగర్ ముందుండాలని అన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రావు మాట్లాడుతూ తయారుచేసిన బోధనోపకరణములకు సంబంధించిన చిన్న వీడియో తీసి పంపితే అది అందరికీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయులు పిల్లలు నేర్చుకోవడమే లక్ష్యంగా సాగాలని తెలిపినారు. కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి కర్ర అశోక్ రెడ్డి, స్టేట్ రిసోర్స్ గ్రూపు సభ్యులు గాజుల రవీందర్, నోడల్ అధికారులు, సెక్టోరల్ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భద్రయ్య, సైన్స్ అధికారి చాడ జైపాల్ రెడ్డి వివిధ మండలాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




**మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్**

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

**రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**



**మాట్లాడుతున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

**కరీంనగర్, కెరటం న్యూస్**

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని గౌరవ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ శాసనసభ్యులు డా.రసమయి బాలకిషన్ యువతకు పిలుపునిచ్చారు. మానకొండూర్ నియోజకవర్గ కేంద్రంలో కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మెన్ శ్రీ.జీవి.రామకృష్ణారావు నివాసంలో ఈరోజు మండల యూత్ అధ్యక్షుడు అడప శ్రీనివాస్ అధ్యక్షతన మానకొండూర్ మండల యూత్ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఘనత యువజన విభాగానికి దక్కిందని ఆయన గుర్తు చేశారు. అదే విధంగా టీఆర్ఎస్ పార్టీ నుండి అవతరించిన బీఆర్ఎస్ పార్టీ పటిష్టత తోపాటు రానున్న ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పాటు పడాలని ఎమ్మెల్యే రసమయి గుర్తు చేశారు.

# నేతాజీ జయంతిని పభుత్వమే నిర్వహించాలి




**మాట్లాడుతున్న ఏఐఎస్‌బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవ్వ వంశీధర్‌రెడ్డి**

**కరీంనగర్, కెరటం న్యూస్**

స్వాతంత్ర సమరయోధుడు నిష్కలంక దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదినాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ఏఐఎస్ బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవ్వ వంశీధర్ రెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడం బాధాకరమని అన్నారు. జనవరి 23 ను దేశ్ ప్రేమి దివాస్ గా ప్రకటించి సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేకమంది జాతీయ నేతల జయంతులు వర్ధంతిలు అధికారికంగా నిర్వహిస్తున్న నేతాజీ జయంతిని నిర్వహించకపోవడం లో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జయంతిని రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ బి నాయకులు ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐఎస్ బి రాష్ట్ర కార్యదర్శి మొలుగు హరికృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు ముత్యాల హరీష్ రెడ్డి నాయకులు అభిలాష్, శంకర్. రాజేష్ నీరజ్ తదితరులు పాల్గొన్నారు.